"మళ్ళీ వుద్యోగం కోసం తిప్పలు పడక తప్పదు" అంది తులసి.

"చెట్టంత మగాడినుంచుకుని కూడా పాపం మీకు ఉపయోగంలేదు" హేళనగా సురేష్ వంక చూస్తూ అంది గంగాభవాని.

"ట్రయల్ రన్ వేయకుండానే ఉపయోగం లేదన్నారంటే బావుండదు. గ్యారంటీ స్టఫ్! బాగోపోతే చెప్పండి మనీ రిఫండ్!" అన్నాడు సురేష్ .

గంగాభవాని మొఖం మాడ్చుకుని వెళ్ళిపోయింది.

సురేష్ బయల్దేరాడు.

"బెస్టాఫ్ లక్" అంది తులసి బయటవరకూ వచ్చి.

"బెస్టాప్ లక్కా? ఇంకేదో అన్నావనుకున్నాను" నిరాశగా అన్నాడతను.

విన్సెంట్ ఆఫీస్ హిమాయత్‌నగర్‌లో వుంది.

కొద్ది క్షణాలు రూమ్ బయట వున్న నేమ్ ప్లేట్ వంక చూశాడు సురేష్.

వెళ్ళాలా వద్దా? ఫిలోమినా అతని భార్య కాబట్టి తను ఫిలోమినా గురించి అలా మాట్లాడాడు కాబట్టి నో గ్యారంటీ?

ఏదేమయినా ప్రస్తుతం ఉద్యోగం అవసరం.

ప్యూన్ అతనిచ్చిన కాగితం తీసుకెళ్ళి అర నిమిషంలో తిరిగి వచ్చాడు.

"రమ్మంటున్నారు"

లోపలకు నడిచాడు

"గుడ్ మాణింగ్"

"హలో హలో కమిన్ సిడౌన్."

గొంతులో అయిష్టం తెలిసిపోతూనే వుంది. తులసి చెప్పింది నిజం.

అంతా స్పాయిల్ చేసుకున్నాడు తను.

'వాట్ ది హెల్ యూ హావ్ డన్ సురేష్ ? దొరుకుతూన్న ఉద్యోగాన్ని చేజేతులా ఫిలోమినా బటక్స్ వల్ల చెడగొట్టేశావ్'

కుర్చీలో కూర్చున్నాడు.

"అయ్ థింక్ అయామ్ ఇన్ టైమ్! షార్ప్ టెన్"

"ఎస్ ఇన్ టైమ్ అఫ్‌కోర్స్"

నిశ్శబ్దం!

"డూ యూ లైక్ హావ్ కాఫి?"

"నో అయ్ లైక్ టూ హావ్ జాబ్"

"ఓ జాబ్. యస్ అయామ్ సారీ మిస్టర్ సురేష్. మాణింగ్ పర్సనల్ ఆఫీసర్‌తో

మాట్లాడాను. నిన్నే ఒకతనిని వనాఫ్ ది డైరెక్టర్స్ నెప్యూ అపాయింట్ చేసుకున్నారు...”

చాలా కాజువల్‌గా పిస్టల్ తో కాల్చినట్లు.......

ఇదే ఇంకో చోట అయితే తన ‘ఫ్లో’ మొదలయ్యేది. కానీ ఇప్పుడు దిసీజ్ నాట్ ది టైమ్. తులసి కోసం ఏదొక జాబ్ అవసరం తనకు. ఎంత చిన్నది, ఎంత క్రూరమైనది అయినా సరే.

ఎనీ వే - స్టిల్ దేరిజ్ పాజిబులిటి.

మరో అయిదారు నెలల్లో అతను చేసిన గాయానికి బాండెజ్ కట్టే ప్రయత్నం.

“అయామ్ రియల్లీ సారీ”

“మీతో ఓ నిజం చెప్పాలి” అన్నాడు సురేష్.

“ఎస్ ! వాటీజిట్?

“నిన్న నా హాబీ గురించి మీతో చెప్పాను గుర్తుందా? రోజూ ఫిలోమీనా అనే అమ్మాయి బటక్స్‌మీద చాచి చేత్తో కొట్టేవాడినని! నిజానికి రోజూ కాదు. చాలాసార్లు కాదు చాలా తక్కువసార్లు . మహా అయితే రెండు మూడు సార్లనుకుంటాను”

“ఐసీ!”

“ఇంకో అబద్ధం కూడా చెప్పాను. అలా కొట్టడం ఫిలోమినా ఎంజాయ్ చేసేదని! ఇన్‌ఫాక్ట్ ఆమె ఎంతో ద్వేషించేది”

“కాని ఆ విషయం నాకెందుకు చెపుతున్నారో.....”

“జస్ట్ ఫర్ యువర్ యిన్‌ఫర్మేషన్. నా జాబ్ గురించి. ప్రస్తుతానికి చిన్న జాబ్ అయినా సరే ఇప్పిస్తే”

సురేష్‌కి తెలిసిపోతూనే వుంది. తను టైమ్ వృధా చేస్తున్నాడు విన్సెంట్ వుద్యోగం యివ్వడు గాక యివ్వడు.

“ప్లీజ్! డోంట్ ప్రెస్ మీ నథింగ్ ఎట్ ప్రెజెంట్”

సురేష్ బయటికొచ్చేశాడు.

మొదటిసారిగా భయం వేసింది. ఇప్పుడేమిటి చేయటం? ఏ ఉద్యోగమూ దొరక్కపోతే ఇల్లు గడవటం ఎలా? తులసి ఇబ్బందుల పాలవటం తను చూడగలడా? ఊహు తనవల్ల కాదు! తను చేయలేని పని అదొక్కటే. తులసి సుఖంగా, ఆనందంగా వుండటం కోసం ఏమైనా చేస్తాడు. ఎనీ డామ్ థింగ్!

ఎదురుగా కొంతమంది స్త్రీల ప్రొసెషన్ వస్తోంది నినాదాలు చేసుకుంటూ.

ఫుట్‌పాత్ మీద నిలబడ్డాడు సురేష్ .

ఏభయ్‌మంది స్త్రీలుంటారు ఆ వూరేగింపులో.

ముందు నడుస్తున్న వాళ్ళ చేతిలో బానర్. అందులో ఓ అమ్మాయి అందంగా  సెక్సీగా సురేష్ కళ్ళు నులుముకుని మళ్ళీ చూశాడు .  మైగాడ్!

తులసి......అవతలి వైపు దీప.  అంతా వాళ్ళాఫీసు వాళ్ళే.

మానేజ్‌మెంట్ డౌన్ డౌన్.

ప్రభుత్వం రక్షణ కల్పించాలి

తులసి తనను చూడలేదు.  సెక్రటేరియేట్  వైపు వెళ్ళింది.  ప్రొసెషన్. వెనుకే నలుగురు లేడీ కానిస్టేబుల్స్.

సురేష్ హోటల్లోకి నడిచి 696 రూం నెం . బటన్ నొక్కాడు.

“ఓ వచ్చావా!  నీ  గురించే ఆలోచిస్తున్నాను.  అంతులేదేమిటా అని”

“హౌ ఆర్ యూ?” లోపలికి నడిచి సోఫాలో  కూర్చున్నాడు.

“ఫైన్ థాంక్యూ!  ఇంకో వారం రోజుల్లో మళ్ళీ డాన్స్ చేయగలనుకుంటాను.”

“షూర్!”

“మామూలుగా భోజనం, వాకింగ్, నిద్ర ..అన్నీ  చేసేయచ్చు కదూ!”

“ఒకటి తప్ప!” అన్నాడు సురేష్ .

“ఏమిటది?” అడిగిందామె

“నో మోర్ హాంగోవర్ ట్రాజెడీస్”

“ఓ షూర్! దాని లోటేమిటో నాకిప్పుడు తెలిసివచ్చింది” నవ్వుతూ అందామె.

రాజ్యలక్ష్మి మంచం మీద పడుకున్నదల్లా కళ్ళు సగం తెరచి సురేష్ వైపు చూసింది.

“గుడ్‌మాణింగ్ !” అంది చిరునవ్వుతో మత్తుగా

“గుడ్‌మాణింగ్ ! నటాషాతో బుక్కయిపోయింది.  కావాలంటే గుడీవినింగ్ చూద్దాం” అన్నాడతను.

“కాఫీ తీసుకుందామా?” అడిగింది నటాషా.

“ఓ ఎస్”

ఆమె  ఫోన్ తీసుకుని కాఫీ ఆర్డర్ చేసింది.

“నువ్వు కాఫీ తీసుకో.  నేను కోర్టుకెళ్ళి వస్తాను” అందామె.

“కోర్టుకా?”

“అవును”

“ఎందుకు?”

“స్ట్రిప్ టీజ్ చేసినందుకు పోలీసులు కేసు పెట్టారు నా మీద. ఇవాళ అటెండ్ అవ్వాలి”

"అదేమిటి రోజూ చేస్తూనే వుంటారుగా అది"

"ఇన్స్‌పెక్టర్ కొత్తవాడు. మరీ యంగ్! సడెన్‌గా 'స్ట్రిప్'లో స్త్రీని చూసేసరికి కన్‌ఫ్యూజ్ అయిపోయి అరెస్ట్ చేశాడు. వెళ్తాను, రేపు రాకూడదూ? ఐ విల్ బి ఫ్రీ"

"మైగాడ్! నువ్వు ఫ్రీగా దొరికే రోజు ఒకటుంటుందన్నమాట. నేనింకా అన్నిరోజులూ కాష్‌డౌన్ అనుకుంటున్నాను"

అతని కాలర్ పట్టుకుని పెదాల మీద ముద్దు పెట్టుకుని వెళ్ళిపోయిందామె.

బేరర్ కాఫీ తీసుకొచ్చాడు. సురేష్ ముందుంచి వెళ్ళిపోయాడు.

"ఒన్ బై టూ చేసుకుందామా?" అడిగింది రాజ్యలక్ష్మి లేచి కూర్చుంటూ.

"టూ బై వన్ నాకిష్టం!"

"ఈ మధ్య కనిపించటం లేదేం"

"వెరీ బిజీ. తులసి పగలు కూడా ఇంట్లోనే వుంటుంది కదా ఇద్దరు మనుషుల హార్డ్ వర్క్"

"ఎందుకని"

"ఉద్యోగం పోయింది"

" మైగాడ్ ! మరెట్లా?"

"జాబ్ కోసం వేట ఎక్కువచేశాను. అయ్ మస్ట్ గెట్ ఇమీడియట్లీ."

"ఏ జాబ్ అయినా చేస్తారా?"

"ఏదయినా సరే మీరు క్యాబరే చేసేప్పుడు విసిరే బట్టలు పట్టు కోవాలన్నా రడీయే"

ఆమె లేచి తన కాఫీని సగం సాసర్లో వంచి తాగసాగింది.

"ఆర్ యూ సీరియస్?"

"బట్టల విషయంలోనా?"

"జాబ్ విషయంలో"

"వాడ్డూ యూ మీన్ సీరియస్? వెంటనే ఏదో ఒకటి దొరక్కపోతే నేను, తులసి పస్తులుండాలి అదీ నడిరోడ్డు మీద"

"కెన్ ఐ హెల్ప్‌యూ?" అతను రిలాక్స్ అవటం చూసి అడిగిందామె.

సురేష్ ఆశ్చర్యంగా చూశాడు.

"అంటే........మీరు...........జాబ్ యిప్పించగలరా?"

"ఐ థింక్ సో" బద్ధకంగా వళ్ళు విరుచుకుంటూ అందామె.

"రాజ్యలక్ష్మిగారూ! వెంటనే జాబ్ కావాలి నాకు! ఈ సహాయం చేశారంటే మీ ఋణం వుంచుకోను. శరీర కష్టం చేసి తీర్చుకుంటాను."

ఆమె పగలబడి నవ్వసాగింది.

"యూ ఆర్ రియాల్లీ మార్వలెస్ " నవ్వాపుకున్నాక అంది.

"మాటల్లో కాదు కావాలంటే తులసి నడగండి.

"ఆల్‌రైట్ నెక్ట్స వీక్."

"తులసినడగటమా?"

"ఆర్ యూ రియల్లీ సీరియస్?"

"ఎస్ ! వైనాట్ ఆఫ్టాాల్ ఒక రాత్రంతా స్పృహ లేకుండా గడిపినవాళ్ళం."

" ఎక్కడ జాబ్"

"నాకు తెలిసినతను. సహదేవ్ అనీ హి కెన్ హెల్ప్ యూ. బిగ్‌షాట్ యూ నో."

ఆమె చేతిని తన చేతుల్లోకి తీసుకున్నాడు సురేష్

"ప్లీజ్ హెల్ప్‌మీ చెప్పాను కదా! ఐయామ్ డెస్పరేట్"

ఆమె చేతిని వెనక్కు లాక్కుంది.

"ఓ కె .....వచ్చే సోమవారం మాణింగ్ నైన్‌కి రండి"

"ఎయిట్ కే వచ్చేస్తాను."

"మీ యిష్టం ....." నవ్వుతు అందామె.

"ఇంక వెళ్ళిరానా?"

ఆమె అతనితోపాటు తలుపు వరకూ వచ్చింది. ఫోన్ మోగటం వినిపించింది. సురేష్‌కి నవ్వు వచ్చింది.

"ఓ పాట గుర్తుకొస్తుంది " అన్నాడు.

"ఏమిటది?"

"ఫోనయినా కాకపోతిని మీ వేడి వూపిరి తాకగా"

ఆమె తలుపు మూసివేసింది నవ్వుతూ.

"ప్లేన్ అరగంట లేట్" అంది నటాషా వెయిటింగ్ లాంజ్‌లో నుంచి మళ్ళీ అతని దగ్గరకొస్తూ.

"మళ్ళీ ఎప్పుడు బాంబే నుంచి రావటం?"

"ఏమో? నేను వచ్చేసరికి నువ్వు ఎక్కడో జాబ్ చేస్తుంటావనుకుంటాను."

"డెఫినిట్. కుక్క బిస్కెట్లో , బ్రాసరీలో ఏదో ఒక సేల్స్‌మెన్ గా నయినా చేరిపోతాను .

నటాషా నవ్వింది "కాసేపు మాట్లాడు...నాకింకా యిరవై అయిదు నిమిషాల టైమ్ వుంది"

"ఏం మాట్లాడను?"

“మీ పిన్ని ఎలా వెళ్ళిపోయింది? ఆమె భక్తురాలు కదా . ఎప్పుడూ పూజలు ,వ్రతాలూ చేస్తూండేది. ఇంకా నమ్మలేకపోతున్నాను”

“ట్రూత్ తెలుసుకోటానికని రామాయణ భాగవతాలు చదివింది. తరువాత చర్చికెళ్ళింది. నెల రోజులు ఫాదర్‌తో డిస్కషన్స్ జరిపాక ఓ రోజు చర్చికెళ్ళటం మానేసేసరికి ఫాదరే ఆమె కోసం వచ్చాడు. ఆ తరువాత ఫాదరే ఆమె కోసం రోజు యింటికొచ్చేవాడు.

యిద్దరూ డాక్టర్ దగ్గరకు వెళ్ళినప్పుడు సంగతి తెలిసి ఫాదర్ పారిపోయాడు. ఆ తరువాత ఆత్మ పరమాత్మల విలీనం గురించి తెలుసుకోడానికి స్వామిజీ ఆశ్రమానికి వెళ్ళింది. ఇద్దరూ మర్నాడు పొద్దున ఆశ్రమం వెనుక గార్డెన్‌లో పరమాత్మలో లీనమయి, ఆశ్రమం వూడ్చే భక్తులకు కనిపించారు. ఆ తరువాత ఆశ్రమం స్వామీజీ అసిస్టెంట్ హేండోవర్ చేసుకున్నాడు”.